RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 116 పేజీలు - 06 వెల - 02/- గురువారం 20 మార్చి 2025

## పర్యవేక్షించిన జిల్లా విద్యా అధికారిని




**అక్షర వేదం/మంథని:** ఈ రోజు జిల్లా విద్యాధికారి డి మాధవి జడ్ పి హెచ్ ఎస్ అరెండ పాఠశాలను సందర్శించారు. ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఎగ్జామ్స్ గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు పరీక్ష సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని చెప్పారు ఎమ్ పి పి ఎస్ అరెండ పాఠశాలను సందర్శించారు. ఎఫ్ ఎల్ న్ ను పరిశీలించారు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

### - సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి: రచకొండ కమిషనర్ సుధీర్ బాబు




**అక్షర వేదం /మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, మార్చి 19:** కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.


## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో సైబర్ కేసు నమోదు



**అక్షర వేదం /క్యాతన్ పల్లి:మార్చ్ 19:** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ స్టేషన్ పరిధిలో ఒక ఫిర్యాది తాను రైల్వే టికెట్ క్యాన్సల్ కోసం కష్టమర్ సపోర్ట్, కస్టమర్ కేర్ సపోర్ట్ కోసం ,గూగుల్ లో వెతకగా ఒక నెంబర్ కనిపించిందని, అదే నిజమైన రైల్వే కస్టమర్ కేర్ నెంబర్ అనుకొని, దానికి కాల్ చేయగా సైబర్ నేరస్తులు టికెట్ క్యాన్సిల్ చేయడంలో సహాయం చేస్తామని, చెప్పివాట్సాప్ లో నా మొబైల్ నెంబర్ కు ఒక లింకు పంపారని, దాని ద్వారా ఒక యాప్ డౌన్లోడ్ చేసుకోమని చేసుకోమనగా, ఆ లింకు క్లిక్ చేసి నేను ఆ యాప్ డౌన్లోడ్ చేశానని, తర్వాత ఆ యాప్ ద్వారా తన బ్యాంక్ అకౌంట్ లోని బ్యాలెన్స్అమౌంట్ ని చెక్ చేసుకోమని చెప్పగా, నేను చెక్ చేసుకున్నానని, వెంటనే నా అకౌంట్లో నుండి 52,000 నిందితుని అకౌంట్ కి ట్రాన్స్ఫర్ అయినవి, తర్వాత నేను మోసపోయానని తెలుసుకొని, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా, ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్, ఐ, జి, రాజ శేఖర్ కేసు నమోదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటర్నెట్లో, కస్టమర్ కేర్ ,నెంబర్ ని వెబ్సైట్స్ని వెతికేటప్పుడు, ఆ వెబ్సైట్, కస్టమర్ కేర్ నెంబర్, నకిలీదా కాదా చెక్ చేసుకోవలని కోరారు.

## కరోనా సమయంలో కేంద్రం ఇచ్చిన వెంటిలేటర్ల పై బిజెపి నేత రంజిత్ కుమార్ తీవ్ర విమర్శలు:

### - సిబ్బందికి కౌన్సిలింగ్, పోస్టుమార్టం గదుల మరమ్మత్తులపై ఆందోళన



**అక్షర వేదం/వరంగల్:** వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాట మహా ధర్నాలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెంటిలేటర్ల సంఖ్యపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ, "కరోనా సమయంలో ఇచ్చిన వెంటిలేటర్ల సంఖ్య ఎంత? ఇప్పుడు వాటి పరిస్థితి ఏంటో సమాధానం ఇవ్వాలి" అని ప్రశ్నించారు.అలాగే, పోస్టుమార్టం గదులలో ఉన్న ఏసీలను మరమ్మత్తు చేయాలని, రోగులను పీడిస్తున్న సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**అక్షర వేదం/పంగిడి పల్లి, కమలాపూర్:** ఎం పి యు పి ఎస్ పంగిడిపల్లి, యందు నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాసు గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల 2024, 2008 డి ఎస్ సి ద్వారా ఉపాధ్యాయులు గా నియామకమై, ఎం పి యు పి ఎస్ పంగిడిపల్లి, యందు విధులలో చేరిన ఎ. రాజేందర్ రెడ్డి మరియు కె. శంకర్ గార్లను ఘనంగా శాలువా కప్పి ఈ కార్యక్రమం లో పాల్గొన్న అతిధులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్కరించారు. ఇదే సందర్భంగా ఇప్పటికి వరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా నిర్వహించిన ఎస్. వసంతరాణి మరియు కొత్త గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తున్న ప్రతాపగిరి శ్రీనివాస్ గార్లను ఈ కార్యక్రమం లో పాల్గొన్న అతిధులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కారించడం జరిగింది. ఈ సమావేశం లో సభాధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో పని చేసే ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధత తో పని చేసినప్పుడే మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు చేర్పిస్తారని అంటూనే పాఠశాలలో ప్రతి సబ్జెక్టు భోదించేందుకు సబ్జెక్టు టీచర్ ఉన్నప్పుడే సమర్త వంతమైన బోధన జరుగుతుందన్నారు. అంతే కాకుండా పాఠశాల లో మౌలిక వసతులు కల్పించి నప్పుడే విద్యార్థులు పాఠశాలలో చేరుతా రన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ , కమలాపూర్ (బాయ్స్ ) సి ఎస్ ఆర్ మల్లిక్ గారు అతిధి గా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుకునేందుకు ఎండా కాలం సెలవులు ప్రారంభం కాకముందే ప్రచార కార్యక్రమం నిర్వహిస్తే మన స్కూల్స్ లలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించుకునే అవకాశాముంది అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ డి. రాధ గారు మాట్లాడుతో పాఠశాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో వి వో బి. మౌనిక, పాఠశాల ఉపాధ్యాయులు కె.సారయ్య, కె. రజిని. మరియు వి.వెంకట్ రాజం, గ్రామ కారోబార్ రాజయ్య, అంగన్వాడీ టీచర్ జి. రజిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటిదొడ్డి మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీతకు పాలాభిషేకం విజయోత్సవ సంబరాలు



**అక్షర వేదం/గద్వాల కేటిదొడ్డి:** అమరుల త్యాగ ఫలితమే ఏ.బి.సి డి.వర్గీకరణ అంతిమ ఫలం కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని మొక్కవోని దీక్షతో వెనుకడుగు వేయకుండా విజయాన్ని సాధించిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు మంగళవారం అసెంబ్లీ లో జరిగిన సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణపై ప్రభుత్వం స్పష్టంగా మద్దతు తెలుపుతూ ఆమోదం చేసిన శుభ సందర్భంగా ముందుగా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరించుకొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30ఏళ్ల సుదీర్ఘ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల త్యాగ ఫలితమే ఏబిసిడి వర్గీకరణ ఫలితం అని అన్నారు ఉద్యమంలో కుట్రలు కుతంత్రాలను తిప్పుకొడుతూ మొక్కవోని నిండు ధైర్య సాహసంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపి దేశస్థాయిలో ఆదర్శవంతం అయ్యేవిధంగా వర్గీకరణ ఫలితాలు సాధించి పెట్టిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కేటిదొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మసీదు తాయప్ప కే.నరసింహులు నందిన్నె అధ్యక్షులు నరసింహులు సి.నరసింహులు గోకరప్ప పెద్ద వీరేష్ చిన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్




**అక్షర వేదం/గద్వాల:** జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 %దీమీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మాతృశ్రీ పాఠశాలలో రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** పట్టణంలోని మాతృశ్రీ హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరుపుకున్నట్లు కరస్పాండెంట్ ఇం దూరి రాజకుమార్ తెలిపినారు. ఇ లాంటి మంచి మంచి ఆక్టివిటీస్ తో పిల్లల యొక్క మేధాసంపత్తి మెరు గుపడుతుందని అన్నారు. ప్రిన్సి పల్ రమాదేవి ఉపాధ్యాయ బృం దం పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించుకున్నారు.ఇందులో భాగం గా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నర్సరీ నుంచి 9వ తరగతి వరకు రెడ్ కలర్ డ్రెస్ లో వచ్చి పాఠశాల కు ఆకర్షణీయంగానిలిచినారు.రెడ్ కలర్ డే యొక్క ప్రాముఖ్యతను ఉ పాధ్యాయులు వివిధ రకాల జవా బుల్ని వివరించారు రెడ్ కలర్ ఫ్రూ ట్స్ అయినా క్యారెట్ బీట్రూట్, కర బూజ,రెడ్ చిల్లి రెడ్ ఉల్లిపాయలు, ఆపిల్,దానిమ్మ లాంటి వివిధ రకా ల రెడ్ కలర్ కి సంబంధించిన వస్తు వులను ప్రదర్శించారు.ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసినందు కు ఉపాధ్యాయ బృందానికి పిల్ల లకి తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్ ధన్యవా దాలు తెలిపినారు.

# సబ్ రిజిస్టార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోని విధులు నుండి తొలగించాలి


తేది: 1[illegible]-03-2025.

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి గారికి,

సందర్భం: తేది:12-02-2025 రోజున జాయింట్ కలెక్టర్ పెద్దపల్లి జిల్లా గారికి మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై పెద్దపల్లి గారికి పిర్యాదు చేసిన కూడా ఎటువంటి చర్యలు చేపట్టక పోవటం పైన పిర్యాదు నమోదు చేయుట గురించి.

విషయం:- శ్రీలక్ష్మి మోడరన్ రైస్ & ఆయిల్ మిల్లు (సూరయ్యపల్లి) ఓనర్ ఓల్లాల సత్యనారాయణ 9,32,15,243 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి బాకీ ఉన్నాడు (డిఫాల్టర్) అని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ & జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ గారు మంథని సబ్-రిజిస్ట్రార్ కు కమ్యూనికేటెడ్ చేసిన కూడ మోసంతో ఓల్లాల సత్యనారాయణ & కుటుంబ సభ్యుల ఆస్తులు వేరే వ్యక్తులకు బదలాయించిన సబ్-రిజిస్ట్రార్ పైన శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు చేపడుతూ ప్రభుత్వోద్యోగి అయ్యి ఉండి ప్రభుత్వాని మోసం చేసిన (I/c) సబ్-రిజిస్ట్రార్ ఉద్యోగిని శాశ్వతంగా విధుల నుండి తొలగిస్తూ, డిఫాల్టర్ ఓల్లాల సత్యనారాయణ & అతని కుటుంబ సభ్యుల ఆస్తులు జప్తు చెయ్యాలని పిర్యాదు.

*****

పై విషయాన్ని పురస్కరించుకొని మంథని మండలంలోని సూరయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ లక్ష్మి మోడరన్ రైస్ & ఆయిల్ మిల్ ఓనర్ అయిన ఓల్లాల సత్యనారాయణ, తెలంగాణ ప్రభుత్వానికి 9,32,15,243 కోట్ల రూపాయలతో పాటు TAX మరియు PENALITY చెల్లించకపోవడంతో ఆర్ ఆర్ (రెవిన్యూ రికవరీ యాక్ట్) కింద ఓల్లాల సత్యనారాయణ మరియు వారి కుటుంబ సభ్యులైన భార్య లక్ష్మి, పెద్ద కుమారుడు నవీన్, చిన్న కుమారుడు నరేష్ & కూతురు నవ్యల ఆస్తులు జప్తు చెయ్యాలని & పై వ్యక్తులు డిఫాల్టర్స్ అని ఓల్లాల సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఆస్తులు వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ గానీ, మాడిగేషన్ గాని వేరే వ్యక్తులకు వీరి ఆస్తులు బదలాయింపు చేయకూడదని జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ గారు & కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్

19 MAR 2025

**అక్షర వేదం/మంథని:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు 12.2.2025 రోజున ఫిర్యాదు చేసిన ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదు.మంథని మండలంలోని సూరయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ లక్ష్మీ మోడరన్ రైస్,ఆయిల్ మిల్ ఓనర్ ఓల్లాల సత్యనారాయణ తెలంగాణ ప్రభుత్వానికి 9,32,15,243 కోట్ల రూపాయలతో పాటు,టాక్స్,పెనాల్టీ చెల్లించకపోవడంతో ఆర్ ఆర్ రెవిన్యూ రికవరీ యాక్ట్ కింద ఓల్లాల సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులైన భార్య లక్ష్మి,పెద్ద కుమారుడు నవీన్,చిన్న కుమారుడు నరేష్ కూతురు నవ్యల ఆస్తులు జప్తు చెయ్యాలని,డిఫాల్టర్స్ ఓల్లాల సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఆస్తులు వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ కానీ,మాడిగేషన్ గాని వేరే వ్యక్తులకు వీరి ఆస్తులు బదలాయింపు చేయకూడదని జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ టి పెద్దపల్లి సబ్ రిజిస్టర్ మంథని కమ్యూనికేటెడ్ చేసినా కూడా కుట్రపూర్వకముగా ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ డిఫాల్టర్స్ అయినా వీరి ఆస్తులను వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఆస్తులను బదలాయింపు చేసిన సబ్ రిజిస్టార్ పైన శాఖపరమైన చర్యలతో పాటు,చట్టపరమైన చర్యలు తీసుకొని,వీలైతే విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తూ వెంటనే 9 కోట్ల రూపాయలతో పాటు,టాక్సీ పెనాల్టీలను వెంటనే ఆర్ ఆర్ ప్రకారం రికవరీ చేసి ప్రభుత్వాన్ని మోసం చేయడమే కాకుండా ప్రభుత్వానికి బాకీ పడిన ఆస్తులను కుట్రపూర్వకంగా, మోసంతో మాడిగేషన్ చేసుకున్న ఓల్లాల సత్యనారాయణ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తూ,ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసుకోవాలని బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

- కాంగ్రెస్ పాలనలో చారిత్రిక బిల్లులకు అమోదం: తోటకూర వజ్రేష్ యాదవ్.
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కారు: డాక్టర్ రాపోలు రాములు.



**అక్షర వేదం/ మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, మార్చి 19:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బీసీబిల్లు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్, రాపోలు రాములు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, సింగిరెడ్డి పద్మా రెడ్డి, సుమన్ నాయక్, రాసాల వెంకటేష్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

**అక్షర వేదం/గద్వాల:** జిల్లా ఎస్సీ.ఎస్టీ.మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ డిమాండ్ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జాబ్ క్యాలండర్ ప్రకారము భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేపట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ ఎస్టీ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని ఉద్యోగాలన్నీ ఏకపక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు 30ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఉన్న న్యాయంను సుప్రీమ్ కోర్ట్ గుర్తించి సంచలనమైన తీర్పు చెప్పిందని ఆయన తన సంతోషంను వ్యక్తం చేశారు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టంను అమలులోకి తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు విద్య ఉద్యోగ రంగాలలో ఎస్సి లకు న్యాయం చేయడం తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు భారత దేశం లో ఎక్కడ లేని విధంగా 30 సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటం చేసింది ఒక్క మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం.ఆర్.పి.ఎస్ మాత్రమేనని ఆయన కొనియాడారు ప్రస్తుతం ఈ పోరాటం విజయం దేశంలో ఒకే ఒక వ్యక్తి కి చెందుతుందని ఆయనే మందకృష్ణ మాదిగ అని మందకృష్ణ మాదిగ వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని ఆయన చేసిన 30ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే నేడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ ఎస్టీ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయప్రకాశ్ అన్నారు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినందుకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ కు మంత్రులకు మిగతా శాసన సభ్యులకు అందరికి జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ, ఎస్టీ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెండింగ్ గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలి: టిఎన్టియుసి



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 19:** గోదావరిఖని టిఎన్టియుసి కార్యాలయంలో సింగరేణి కార్మికుల సమస్యలపై బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 2018లో రిటైర్డ్ అయిన కార్మికుల పెండింగ్ గ్రాట్యుటి వెంటనే ఇవ్వాలని సింగరేణి యజమాన్యాన్ని టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పి మణిరాం సింగ్, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. కార్మికులు 1ు1ు2017 నుండి 31 /1/ 2018 వరకు రిటైర్ అయిన ఉద్యోగులకు కోర్టు తీర్పు ఆధారంగా పెరిగిన 20లక్షల గ్రాట్యూటీ ఇప్పించాలని సి%ు%ఎండి, సింగరేణి యాజమాన్యాన్ని టిఎన్టియుసి పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, చిటికెల రాజలింగు, గుండెబోయిన ఓదెలు, పెగడపల్లి రాజనర్సు, సల్ల రవీందర్, బేక్కం వీరేందర్, సుందిల్ల స్వామి పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలు దగ్ధం..

**- రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

**- పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్..**

**అక్షర వేదం/హసన్ పర్తి మార్చి 19:** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలు దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపెట్టినట్టు ఉందన్నారు కేవలం 7. 57% నిధులు కేటాయించడం అనేది విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేయడమే అన్నారు ఎన్నికల ముందు మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతలో విద్యారంగం లేదు అని ఈ బడ్జెట్ చూస్తే అర్థమవుతుందన్నారు కొఠారి కమిషన్ చెప్పినట్లు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయిస్తే తప్ప రాష్ట్రాలలో విద్యారంగం అభివృద్ధి జరగదనే విషయాన్ని ప్రభుత్వాలు పెడచెవిన పెట్టినట్టు ఈ బడ్జెట్ కేటాయింపులున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు ముషరాఫ్ ఆదిత్య ఠాగూర్ యుగేందర్ రాజు బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయ ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం



**బచ్చన్నపేట మార్చి 19 (అక్షరవేదం):-**స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుంది అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్,భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగిందని.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత మరియు కమిట్మెంట్తోనే నిన్నటి రోజున ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు-2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , జనగాం డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి లకుప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోదావరి కన్నీటీ గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం..

**- రైతులకు సాగునీరు అందించక అరిగోస పెడుతున్న సిఎం రేవంత్ రెడ్డి..: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**



**అక్షర వేదం/కరీంనగర్: మార్చి 19:**గోదావరి గొస మహ పాదయాత్ర మూడవ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రం చేరుకుంది. కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విలేఖరుల సమావేశం మాట్లాడారు. అనంతరం కరీంనగర్ నుండి మహపాదయాత్ర తిమ్మాపూర్ నుస్తన్ పూర్ కొత్తపల్లి మీదుగా బెజ్జంకి చేరుకుంది. మహ పాదయాత్ర ప్రజలు ఆపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ....తెలంగాణ రైతంగాన్ని అరిగొస పేడుతున్నా రెవంత్ సర్కార్ కు పాపం తకుతుందన్నారు. కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కులిందని నెపం మ్మెపి కాంగ్రెస్ ప్రభుత్వం బాదునాం చెసిందని, కాళేశ్వరం సేప్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడారని కాళేశ్వరం సేప్ గా ఉంటే గోదావరి నది ఎందుకు..? ఎండిదని ప్రశ్నించారు..మేడిగడ్డలో కుంగిన ఫిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మరమత్తు చేయడం ల్టెదో చేప్పాలన్నారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి జీవం పోస్తే అబద్ధాపు హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నరన్నారని,తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి.కృష్ణ రావు,మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మన్ రావు, రఘువీర్ సింగ్ శంకర్ బోడ్డు రవీందర్, బండారి ప్రవీణ్ మేతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, ఇరుగులరాళ్ల శ్రావన్, కొడి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీ ని కలిసిన రామగుండం కమిషనర్ అరుణశ్రీ



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి19:** రామగుండం పోలీస్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ ను బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ పరిధిలో పలు సమస్యలు, ఆస్తి పన్ను వసూళ్ళ మీద సిపితో చర్చించారు.

# రేవంత్ అసమర్ధ పాలనకు నిదర్శనం రాష్ట్ర బడ్జెట్


**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**అక్షర వేదం/మంథని: మార్చి 19:** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు.వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు.అందులో భాగంగా బడ్జెట్ లో రూ.6వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు,బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.రూ.2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ.70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ.3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు.కొత్తగా రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ.2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు.అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందాన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి రైతులను,విద్యార్థులను, నిరుద్యోగులను,ఆటో డ్రైవర్ లను,గిగ్ వర్కర్లను, మహిళలను,ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

# సమగ్ర అభివృద్ధికి దిక్సూచి బడ్జెట్

**- ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు**




**అక్షర వేదం/హైదరాబాద్: మార్చి19:** సబ్బండ వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను చేరవేయాలన్నదే మా ప్రజా ప్రభుత్వ సంకల్పం.ఈ లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ మార్గనిర్దేశనం చేస్తుంది. సంతులిత అభివృద్ధికి బాటలు వేస్తుంది.సంక్షేమం,ఆర్థిక స్థిరత్వం, వ్యవసాయాభివృద్ధి,మౌలిక వసతుల పెంపు,విద్యా రంగ పురోగతి,యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామికాభివృద్ధి వంటి కీలక అంశాలకు పెద్దపీట వేసిన ప్రగతిశీల బడ్జెట్ ఇది.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది.అందుకే మా ప్రభుత్వం యువతపై ప్రత్యేక దృష్టి సారించింది.అందులో భాగంగానే ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.6వేల కోట్లు కేటాయించాం.ఒక్కో లబ్ధిదారుడికి రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది.తద్వారా యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి జీవితంలో స్థిరపడేందుకు అవకాశం ఏర్పడుతుంది.ఓవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధిని పరుగులు తీయించాలన్నది మా ప్రణాళిక.అందుకు అనుగుణంగా ఈ బడ్జెట్ సబ్బండ వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతూనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిక్సూచిలా దారి చూపుతుంది.మాటలు చెప్పే ప్రభుత్వం కాదు మాది. చేతల్లో చేసి చూపించి ప్రతిపక్షాల నోర్లు మూయిస్తాం.ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.ఓ వైపు ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూనే, మరోవైపు ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేలా ఈ బడ్జెట్ ఉందని పత్రికా ముఖంగా వారు తెలిపారు.

# మతితప్పి మాట్లాడుతున్న జనక్ ప్రసాద్..

**- ప్రైవేటీకరణకు ఆజ్యం పోస్తున్న ఐఎన్టీయూసీని నిలదీయాలి: టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**




**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 19:** గోదావరిఖని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన ఎంఎండిఆర్ అక్ట్ కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వలేదని.. ఐఎన్టియుసి నాయకుడు జనక్ ప్రసాద్ మతితప్పి అసత్యాలు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాక్ ల వేలానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ సమ్మె చేసిందని గుర్తు చేశారు. నైని బ్లాకుకి అన్ని అనుమతులు తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. దేశంలో బొగ్గుగనుల ప్రైవేటీకరణ కి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. కోల్ ఇండియా, సింగరేణిలో కార్మికుల సంఖ్య 7లక్షలు ఉంటే నేడు రెండున్నర లక్షలకు రావడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలోనే సుమారు 20వేల మందికి కారుణ్య నియామకాల ఉద్యోగాలను ఇప్పించిన చరిత్ర మాదేనని అన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలు మరిచి యాజమాన్యంతో కుమ్మక్కై ప్రైవేటీకరణ కి బాటలు వేస్తున్న ఐఎన్టియుసి ని నిలదీయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, ఆర్జీ1 ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్, పింగళి సంపత్ రెడ్డి, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాసరావు, ఏం రాజేశం, అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, బొగ్గుల సాయి, తిరుపతి పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకా టరాయుల్లను మేడిపల్లి గ్రామ శివా రులో చెరువు కట్ట సమీపంలో పేకా ట ఆడుతున్న ఏడుగురు వ్యక్తు లను అదుపులోకి వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, మరియు 12,500 నగదు స్వాధీనం చేసు కున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు

# రిజర్వేషన్ల బిల్లు అమలుతో బీసీలకు న్యాయం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్**



**బచ్చన్నపేట మార్చి 19(అక్షరవేదం):** రిజర్వేషన్ లబిల్లు అమలుతో బీసీలకు న్యాయం జరుగుతుందని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, అన్నారు.బుధవారం బచ్చన్నపేట లో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజ్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశెట్టిన బిల్లును శాసనసభ ఆమోదం తెలపడం హ ర్షణీయంని దీని ద్వారా విద్య,ఉద్యోగాల్లో బీసీలకు 42 శా తం రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉంటుందని అ న్నారు.అలాగే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ కల్పించే బిల్లును సైతం శాసనసభ ఆమోదించిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల తోనే దీని అమలు చేశారని అన్నారు.

# విలేజ్ రామగుండం జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..




**అక్షర వేదం/రామగుండం:** పెద్దపల్లి జిల్లా విలేజ్ రామగుండం జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య, ఇంచార్జ్ హెచ్ఎం కె వెంకట్ రెడ్డి, రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, బోమ్మక రాజేష్, బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ సతీష్, వసీమ్, ఉపాధ్యాయులు తులసి, లక్ష్మణ్, ఉమా రాణి, వజిదా, స్వరూప్ చంద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**- ధనం కాదు గుణం ముఖ్యం - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**




**అక్షర వేదం /రామగిరి:మార్చి 19:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో బుధవారం రోజు అర్జీ త్రీ,ఏపీఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టి జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు.అనంతరం మాజీ జడ్పీటీసీ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ధనం కన్న గుణం ముఖ్యమని,సహాయం పొందినప్పుడు వారు ఇచ్చే ఆశీర్వచనాలే మనలని కాపాడుతాయని,లయన్స్ క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై కుమార స్వామి శ్యామల దంపతులు గతంలో వారి కూతురు పుట్టిన రోజున సహాయం చేశారు.ఈరోజు మళ్ళీ వారి పెళ్లి రోజున కూడా నిరుపేద కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఈ దంపతులను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ముందుకు రావాలని కోరుతూ అలాగే దంపతులకు మనస్ఫూర్తిగా లయన్స్ క్లబ్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అక్షర వేదం / రామగుండం:మార్చి 19:**మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో మెటీరియల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాల మల్లేశం తండ్రి పేరు లక్ష్యయ్య, వయస్సు 33 ఆర్ /ఓ కరీంనగర్ నివాసి సీలేరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 12 కిలోల గంజాయి గుర్తు తెలియని వద్ద కొనుగోలు చేసి తన యొక్క కారు మారుతి ఎస్ ప్రెస్సో లోడ్ చేసుకొని సీలేరు నుండి వయా కొత్తగూడెం, ములుగు, ఏటూరునాగారం మీదుగా ఎన్ టి పిసి ప్రాంతానికి వచ్చి ఇక్కడ లేబర్లకి కొంత మొత్తం అమ్మి సొమ్ము చేసుకొని మిగిలినది కరీంనగర్లో నివాసముండే తన ఇంటిలో దాచిపెట్టి తరువాత అమ్ముంకుందామని తీసుకవెళ్ళుతుండగా. మార్గం మధ్యలో ఎన్ టి పి సి పోలీస్ వారు పట్టుకొని నిందుతుంది వద్ద నుండి 12 కిలోల గంజాయి, కారును స్వాధీన పరుచుకున్నారు

# రాజీవ్ యువ వికాసం పథకంతో యువతకు బాసట



**అక్షర వేదం/మంథని:మార్చి19:** కాంగ్రెస్ పార్టీ నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతకు బాసట అవుతుందని మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్వతి కిరణ్ పేర్కొన్నారు.ఈ పథకం అమలుకు సహకరించిన ఐటీ,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా మూడు లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అందజేస్తారు.ఏప్రిల్ ఐదు వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది.బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి ద్వారా యువతకు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆర్థిక సహాయం కోసం బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ యువకులు చేసుకున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్దిదారుల జాబితాను ప్రకటించడం జరుగుతుంది.కావున మంథని పట్టణలోని యువతి యువకులు ఉద్యోగ,ఉపాధి, ఆర్థికంగా వారిని ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లు ఆమోదం కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం



**అక్షర వేదం/ గోదావరిఖని: మార్చి 19:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ 42శాతం ఏకగ్రీవ తీర్మానం చేసి ఉభయ సభల్లో బిల్లును విజయవంతం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి శుభాకాంక్షలు తెలుపుతూ... గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం తెలిపినందుకు, 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 సెక్షన్ 9 ప్రకారం జాతీయ కమిషన్ సంప్రదించి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమానమైన అవకాశాలు కల్పించినందుకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అలాగే బీసీ రిజర్వేషన్ బిల్లు 42శాతం పెంచి ప్రజల గుండెల్లో చెరగరాని ముద్ర వేసి రిజర్వేషన్ ప్రక్రియను, దేశంలోనే ఎవరూ చేయలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ తీసుకున్నారన్నారు. జోడోయాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉభయసభల్లో విజయవంతం కావడానికి కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, దిటీ బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు, సాంబమూర్తి ఉమా, చుక్కల శ్రీనివాస్, గుణముక్కుల తిరుపతి, ధూళికట్ట సతీష్, అనుమ సత్యనారాయణ, మారంగుల రమేష్, ఆడేపు రవి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20శాతం తగ్గిన కేటాయింపులు: టీఎస్ యుటీఎఫ్



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడదూరం లో కేటాయింపు జరిగాయని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శు లు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ పేర్కొన్నారు.ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు (7.57%).గత సం వత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు (7.77%)అంకెల్లో రూ1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సం వత్సరం కంటే తగ్గింది.విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలల ను గాలికొదిలేసి,రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభు త్వం మాట్లాడుతున్నది.గురుకులా ల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు.విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15% నిధులు కేటా యించాలని టిఎస్ యుటిఎ ఫ్ డిమాండ్ చేసింది.

# మంచి ఉత్తీర్ణత.. మంచి భవిష్యత్తు మీ చేతుల్లోనే.. కాసిపేట స్వామి దాస్



**అక్షరవేదం /గోదావరిఖని: మార్చి 19:** గోదావరిఖని గర్ల్స్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కాసిపేట స్వామిదాస్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదివి పరీక్షలు రాసి స్కూల్ కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం, కర్రావుల తిరుపతి, కాసిపేట రిచర్డ్, మహేష్ , అశోక్ , కాసిపేట లింగయ్య, కాసిపేట జాన్, వినోద, కాసిపేట శకుంతల , శీల , కాసిపేట అరుణ్ కుమార్, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**- తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్**





**హైదరాబాద్, మార్చి 19 (అక్షర వేదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో గల ప్రతి మేదరి మహేంద్ర బంధువులకు తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాలలో గల అన్ని మండలాలలో ఉన్న అర్హులైన యువతి యువకులు అప్లికేషన్ కు అవసరమైన సర్టిఫికెట్ అన్నిటిని తీసుకొని మీసేవ సెంటర్లో తప్పనిసరిగా అప్లికేషన్ చేసుకోవాలన్నారు. దీని కొరకై ఆయా మండల కమిటీలు మీ మండలాల్లో ఉన్న యువతీ యువకులను ప్రోత్సహించి అప్లికేషన్స్ అప్లై చేపియాలన్నారు. అవసరమైన సర్టిఫికెట్లు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫొటోస్ తీసుకొని మీసేవ సెంటర్ దగ్గరికి వెళ్లి అప్లికేషన్ చేసుకోవాలన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించి విజయవంతంగా పూర్తి అయిన మొదటి మెట్టు తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని పార్టీల శాసన సభ పక్ష నాయకులు అందరూ కలిసి చారిత్రాత్మకమైన బీసీ బిల్లుకు మద్దతు తెలుపడం జరిగిందన్నారు. అన్ని పార్టీలు ముక్తకంఠంగా బీసీలకు వారి హక్కుగా రావలసిన ఈ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. మొదటి ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బడ్జెట్ కేటాయింపులో బిసిలకు తీవ్ర అవమానం

**50 శాతం ఉన్న బీసీలకు 5 శాతం బడ్జెట్ కేటాయింపు జరుగలేదు**

**జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, మార్చి 19 (అక్షర వేదం) :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి తెల్లారే బిసిలకు 11,405 కోట్లు కేటాయించి బిసిలను అవమాన పరుస్తూ వంచనకు గురిచేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మండి పడ్డారు. బీసీ కుల గణన లెక్కల ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపు జరుగలేదని అన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 11,404 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బీసీల దురదృష్టకరమని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులగణన లెక్కల ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపు జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల మొదటి నుంచి కపట ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5 శాతం బడ్జెట్ కూడా కేటాయించలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ సబ్ ప్లాన్ హామీని గురించి అసెంబ్లీలో ఉసే లేదన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలన్నారు. ప్రధానంగా బీసీలల్లో యాదవ, ముదిరాజ్ సామాజిక వర్గాలకు మంత్రి వర్గంలో చోటు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఆలోచన విధానాన్ని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లోనే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం జరగడం లేదన్నారు. దీన్ని అందరూ ఖండించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కూడ మనకు దక్కుతాయా అనే అనుమానం కలుగుతుందన్నారు. బిసిలకు సామాజిక న్యాయం జరగాలని చెపుతూనే బడ్జెట్ కేటాయింపులో బిసిల పట్ల సవతితల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు. బడ్జెట్ కేటాయింపులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నప్పుడు బిసిలకు జనాభ ధామాష ప్రకారం ఎందుకు బడ్జెట్ కేటాయించడం లేదో బిసి ప్రజాప్రతినిధులు, బిసి కుల సంఘాలు, బిసి ఉద్యోగు సంఘాలు, బిసి టీచర్స్ సంఘాలు ప్రశ్నించాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి మన జనాభ ధామాష ప్రకారంగా కేటాయింపులు జరిగే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 17 శాతం ఉన్న ఎస్సీలకు 40వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 10 శాతం ఉన్న ఎస్టీలకు 17 వేల కోట్లు కేటాయించారని తెలిపారు. 56శాతం ఉన్న బీసీలకు మాత్రం 11,405 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. 56 శాతం జనాభ ఉన్న బిసిలకు కేవలం 3.7 శాతం మాత్రమే కేటాయించి బిసిలను బిచ్చగాళ్లుగా ప్రభుత్వం చూస్తుందన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి : డీసీపీ కరుణాకర్

**- నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**





**అక్షర వేదం/ఓదెల మార్చి 19:** పోలీసులు మీకోసం లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓదెల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ హాజరై విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఎసిపి జి.కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్బంగా డీసీపీ మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డి సి పి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టు చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు.కనగర్తి, ఓదెల, పోత్కపల్లి మండలాలకు చెందిన యువతకి వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది.డిసిపి, ఏసిపి, ఇతర పోలీసు అధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, ఎంఈఓ హరి ప్రసాద్, జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ అధికారి ఉద్యోగానికి ఎంపిక



**అక్షర వేదం ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19:** మండల కేంద్రానికి చెందిన బోధన ప్రత్యూష యాదవ్ వసతి గృహ సంక్షేమాధికారి పోస్టుకు ఎంపికైనది. బోధన గట్టయ్య విజయలక్ష్మి కి ముగ్గురు కుమార్తెలు. గట్టయ్య 2004లో మృతిచెందగా, విజయలక్ష్మి ఉపాధి హామీ కూలీ పనులు చేస్తూ ముగ్గురు ఆడపిల్లలను పోషించుచూ చదివించినది. చిన్న కుమార్తె బోధన ప్రత్యూష ఉస్మానియా యూనివర్సిటీలో 2022లో ఎమ్. ఏ ( సోషియాలజీ) లో అత్యంత ప్రతిభ కనబరిచి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు.ఆడపిల్లలకు చదువేందుకని ఇరుగు పొరుగు వారు వారించిన, కుటుంబ పరిస్థితులు అంతంతమాత్రమే ఉన్న మొక్కవోని దీక్ష తో సంక్షేమ అధికారి పరీక్ష లో కాళేశ్వరం జోన్ -1లో 74 వ ర్యాంకు సాధించారు. భవిష్యత్ లో ఎలాగైనా కష్టపడి టీజీపిఎస్ సి గ్రూప్ -1సాధించి పేద ప్రజల సంక్షేమాని కి పాటు పడ్తానని తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్ శివకుమార్..



**అక్షర వేదం/పెద్దపల్లి:మార్చి 19:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్ నందు ఏ,నెగటివ్ బ్లడ్ అత్యవసరం వుందని తెలియగానే వెంటనే బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మిత్రుడు బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా నిధులు నిర్వహిస్తున్న శివకుమార్ కి తెలుపగా వెంటనే హాస్పటల్ కి వచ్చి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.

# ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న

**- ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు - 6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీలకు మంగళం- అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ - ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసమే**



**అక్షర వేదం/గద్వాల:** ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం మహిళలు,వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో ప్రస్తావించలేదు.తుల బంగారం దిక్కు లేదు.చేనేతకు మా హయంలో 1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే, ఇవ్వాల చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు.ఆటో కార్మికుల గురించి ప్రస్తావనే లేదు.యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్ లో లేదు.వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్ గౌడన్నలకు ఇస్తామనీ హామీ ఇచ్చారు.అది ప్రస్తావన లేదు .దళిత సోదరులను మోసం చేశారు.నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ ,కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వం.నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదు.విద్యా భరోసా గురించి ప్రస్తావన లేదు.గురుకుల పాఠశాలలో పిల్లల చనిపోతే పట్టించుకోలేదు.హైదరాబాద్ మహా నగరం పెండింగ్ నగరంగా మారిపోయింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడలా కుప్ప కూల్చారు.ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని దరిద్రపు ప్రభుత్వం.నమ్మిన ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతరెయ్యక తప్పదని ప్రజలను కోరారు.

# తెలంగాణ మైనారిటీలకు తీవ్ర అన్యాయం

- **బడ్జెట్ కేటాయింపుపై యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ము జాహిద్ కఠిన విమర్శలు**



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** తెలంగాణ ప్రభుత్వం 2025-26 బ డ్జెట్‌లో ముస్లింలు, క్రిస్టియన్లు, బౌ ద్ధులు, ఇతర మైనారిటీలకు కేవలం ?3,591 కోట్లు మాత్రమే కేటాయిం చడం పట్ల ముస్లిం మైనారిటీ సం ఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా యి. సామాజిక న్యాయం, సమాన హక్కులు అంటూ మాట్లాడే ప్రభు త్వం మైనారిటీలను పూర్తిగా పక్క నబెట్టి సంక్షేమ నిధులను గణనీ యంగా తగ్గించడం వారి అభివృ ద్ధిని పూర్తిగా నిరోధించడానికి చే స్తున్న కుట్రగా మైనారిటీ నేతలు మండిపడ్డారు.సమాన జనాభా %-% అసమాన బడ్జెట్!తెలంగాణ రా ష్ట్రంలో వివిధ వర్గాల జనాభా శా తం ఆధారంగా బడ్జెట్ కేటాయిం పులను పరిశీలిస్తే, ఘోరమైన అ సమానతలు కనిపిస్తున్నాయి. షెడ్యూల్డ్ కులాలు (%ాజం) -%15.45% జనాభా ? ?40,232 కోట్లు.షెడ్యూల్డ్ తెగలు (%ాం) -% 9.08% జనాభా ? ?17,169 కోట్లు.ముస్లింలు, క్రిస్టియన్లు, బౌ ద్ధులు, ఇతర మైనారిటీలు %-% 15% పైగా ? కేవలం ?3,591 కోట్లు.ముస్లింలు, క్రిస్టియన్లు, ఇతర మై నారిటీలు కలిపి రాష్ట్ర జనాభాలో 15% పైగా ఉన్నా వారికి కేవలం ?3,591 కోట్లు కేటాయించడమేం టిఇదే బడ్జెట్ వివక్షకు ఉదాహరణ. ఇది మేము సహించబోయేది కాదు అని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రై ట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసి డెంట్ మహమ్మద్ ముజాహిద్ ఆగ్ర హం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం మైనారిటీలను పూర్తిగా వెనుకబా టుకు నెట్టడానికి ప్రయత్నిస్తోంది. ముస్లింలు, క్రిస్టియన్లు, ఇతర మై నారిటీలకు కనీస మౌలిక సదుపా యాలు, విద్య, ఉపాధి, ఆరోగ్య పథకాలు అందకూడదన్న కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ప్రజా స్వామ్య వ్యతిరేక చర్య అని ము జాహిద్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే మైనారిటీ సం క్షేమ బడ్జెట్‌ను పునఃసమీక్షించి ము స్లింలు,క్రిస్టియన్లు,ఇతర మైనారి టీలకు తగిన న్యాయం చేయాలి. లేనిపక్షంలోమేము రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపడతాం. మైనారిటీ హక్కుల కోసం గళమెత్తే ప్రతి ఒక్కరూ ఈ అన్యాయంపై పోరాడాలి అని ముజాహిద్ ప్రభు త్వాన్ని ఉద్దేశించి హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి మైనారిటీలకు న్యాయం చేయక పోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం జరగడం ఖాయమని మైనారిటీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి

# ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్




**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సం ద ర్శించి పోలీస్ స్టేషన్లో సిబ్బం ది పనితీరు పోలీస్ స్టేషన్ పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చే శారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న సేవలను అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలీఅన్నారు.కమ్యూ నిటీ పో లిసింగ్ ద్వారా గ్రామాలలో సిసి టివిల పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు కు కృషి చేయాలని అన్నా రు. సైబర్ క్రైమ్, డయల్ 100 వా టి వినియోగంపై విద్యార్థులు, ప్రజ లకు అవగాహన కల్పించాలని సూ చించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిం చాలని అన్నారు.పాత నే రస్థుల కద లికలపై నిఘా పెడుతూ విజిబుల్ పో లీసింగ్,పెట్రోలింగ్ ముమ్మరం చేయిం చడం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి ఫిర్యాదు దారునితోమర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబు దారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయండి అని తెలియజే సారు. ఎస్పీ వెంట ఎస్సై అనిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మున్సిపల్ కమిషనర్ మోహన్




**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భా గంగా మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ మున్సిపల్ కార్యాలయం లో పారిశుద్ధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గు రించి అవగాహన కల్పించినారు. కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురిం చి పారిశుద్ధ్య కార్మికులకు అవగా హన కల్పిస్తూ పారిశుద్ధ్య కార్మికు లు ప్రజల వద్దకు వెళ్లి తడి చెత్త పొ డి చెత్త హానికరమైన చెత్త గురించి ఇంటింటికి తెలియజేస్తూ చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇవ్వాలని మీరు ప్రతి ఇంటికి పారి శుద్ధ్య పనులు చేయడానికి వెళ్తారు కాబట్టి మీరు ప్రజలకు విన్నవించిన చో మీ ద్వారా ప్రజలు మార్పు చే సుకుని తడి చెత్త పొడి చెత్త హాని కరమైన చెత్త వేరు చేసి ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపినారు. ము ఖ్యంగా ప్రజలు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకొని తడి చెత్త పొ డి చెత్త హానికరమైన చెత్తను వీధు లలో పారవేయకుండా మరియు మురికి కాలువలలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇ వ్వాలని కోరినారు మెట్ పల్లి ము న్సిపాలిటీని క్లీన్ సిటీగా మరియు చెత్త రహిత పట్టణంగా ఉండటా నికి కృషి చేస్తున్నామని తెలిపినా రు.ఈ కార్యక్రమంలో మేనేజర్ వెం కటలక్ష్మి,ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్ట ర్ రత్నాకర్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,అశోక్,వి నరేష్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# యాదవులందరం ఏకమవుదాం

- **యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 19:** జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవు లందరం ఏకమవుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.మెట్ పల్లి మం డలం సత్తక్క పల్లి గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వ హించి సభ్యత్వాల నమోదు యా దవుల ఐక్యత సమస్యల పరిష్కా రం హక్కుల సాధన తదితర విష యాలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం సత్తక్క పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యు లు మొత్తం 19 మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా ముఖ్య సలహాదా రు తొట్ల చిన్నయ్య యాదవ్ ఇం చార్జిలు తిప్పనవేని రవియాదవ్ , అంకం శంకర్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ఈ కార్యక్రమంలో జిల్లా కా ర్యవర్గ సభ్యులు గ్రామ యాదవ సంఘ సభ్యులు గుండెల నాగేష్ యాదవ్, పంతంగి రాజేందర్ యా దవ్,భీమనేని రాజేష్ యాదవ్, రంజిత్ యాదవ్,పోడేళ్ల మహేష్ యాదవ్,అంకం అశోక్ యాదవ్, భైర సతీష్ యాదవ్,బైకం లావణ్య యాదవ్,రాజకళ యాదవ్, లత యాదవ్ తదితరులు పాల్గొ న్నారు.